@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | మంగళవారం, 28 నవంబర్ 2023 | పేజీలు: 04

# ఆలోచించి ఓటేయండి

రైతుబంధును ఆపించిన ఘనులు కాంగ్రెస్ వాళ్లు

**ఐదేళ్ల భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలు ఇవి**



- దళితబంధును అడ్డుకున్న కాంగ్రెస్ దరిద్రులు
- వారు చేయని లాలూచి పనులు లేవు
- అసైన్డ్ భూములకు పట్టాలు ఇప్పించే బాధ్యత నాదే
- షాద్‌నగర్ ప్రజాశీర్వాద సభలో సిఎం కెసిఆర్



(నేటి ఫోకస్ న్యూస్- షాద్‌నగర్, నవంబర్27)

వచ్చే ఐదేళ్ల భవిష్యత్ ఎంతో ముఖ్యమని, అందువల్ల ఆలోచించి ప్రజలు ఓటేయాలని సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు. రైతుబంధును ఆపించిన ఘనులు కాంగ్రెస్ వాళ్లని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే యధావిధిగా దీనిని అమలు చేస్తామని అన్నారు. అలాగే అసైన్డ్ భూములకు తొలి కేబినేట్‌లోనే పట్టాలు ఇచ్చే కార్యక్రమం చేపడతామని అన్నారు. యాసంగి రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో వేయకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్ మిగతా 2లో..



# తెలంగాణలో అధికారం 'బీజేపీ'దే

**సుడిగాలి పర్యటనలతో మోడీ ప్రచారం**

- తొలి బిసి ముఖ్యమంత్రిని నియమిస్తామని ప్రకటన
- అంధ విశ్వాసాల ముఖ్యమంత్రి అసవరం లేదని వ్యాఖ్య
- పివిని అవమానించిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపు



- హుజూరాబాద్‌తో ట్రైలర్ చూపామనివ్యాఖ్య
- కరీంనగర్, మహబూబాబాద్ సభల్లో ప్రధాని మోడీ ప్రచారం

(నేటి ఫోకస్ న్యూస్, మహబూబాబాద్/కరీంనగర్,నవంబర్27)

మరో 24 గంటల్లో తెలంగాణ ఎన్నికల ప్రచారం ముగియనుండడంతో పార్టీలు జోరుగా ప్రచారం నిర్వహించారు. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ అగ్రస్థాయి నేతలు రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం పలుచోట్ల ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్,కరీంనగర్ బీజేపీ సకలజనుల విజయ సంకల్ప సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రాబోతోందని ఆయన విశ్వాస మిగతా 2లో..





## బిజెపి గెలవకుండా రేవంత్ కుట్ర..

- అయినా కామారెడ్డిలో మాదే గెలుపు
- మీడియాతో కిషన్ రెడ్డి వెల్లడి

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్27):

కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థి వెంకట రమణారెడ్డి గెలుపు అవకాశాలను దెబ్బతీయాలనే కుట్రతో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కామారెడ్డికి వచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన మిగతా 2లో..

## రైతుబంధుకు ఎన్నికల కమిషన్ బ్రేక్..

- ఇచ్చిన అనుమతిని వెనక్కి తీసుకుంటూ ఉత్తర్వులు
- నిబంధనలు ఉల్లంఘించడం వల్లనే అని వెల్లడి
- ఇసి ఆదేశాలతో నిలిచి పోయిన రైతుబంధు జమ




(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబరు 27)

ఎన్నికల ముందు రైతుబంధు పంపిణీకి అనుమతి దక్కడంతో సద్వినియోగం చేసుకోవచ్చని భావించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఊహించని షాక్ తగిలింది. రైతుబంధు పంపిణీని నిలిపివేస్తూ ఇసి ఉత్తర్వులు ఇచ్చింది. నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా నగదు పంపిణీ అనుమతిని ఎన్నికల సంఘం రద్దు చేసింది. మిగతా 2లో..

## కాంగ్రెస్ రైతు వ్యతరేక విధానం బట్టబయలు

**రైతుల నోటికాడ బుక్కను ఎత్తగొట్టారు**

- ఇది ఎన్నికల పథకం కాదని తెలియదా అంటూ ఆగ్రహం
- రైతువ్యతిరేక కాంగ్రెస్‌కు ఓటేయొద్దని పిలుపు
- రైతుబంధు నిలిపివేతపై కవిత ఆగ్రహం

(నేటి ఫోకస్ న్యూస్- నిజామాబాద్, నవంబరు 27)

కాంగ్రెస్ పార్టీ తన రైతు వ్యతిరేక విధానాన్ని మరోసారి రుజువు చేసుకున్నదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రైతుల నోటికాడ బుక్కను గుంజు కుందని విమర్శించారు. ఆ పార్టీ నా యకులు వెంబటబడి రైతు బంధును నిలిపివేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఎన్నికల కోసం తెచ్చింది కాదని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రైతు బంధును కాంగ్రెస్



వెంటపడి మిగతా 2లో..



## రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం
- వచ్చీరాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం
- నియోజకవర్గ ప్రజలకు గ్యారెంటీలపై భట్టి సంతకం

(నేటి ఫోకస్ న్యూస్-మధిర, నవంబర్27):

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైందని సీఎల్పీ నేత, మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అవినీతి కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించబోతున్నారని అన్నారు. మిగతా 2లో..

## తొమ్మిదేళ్లలో దగాపడ్డ తెలంగాణ


- ప్రజలు ఆలోచించి ఓటేయాలి
- ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం
- భువనగిరి రోడ్‌షోలో కాంగ్రెస్ నేత ప్రియాంక



(నేటి ఫోకస్ న్యూస్- యాదాద్రి భువనగిరి, నవంబర్27):

బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రజలకు ఏం చేసిందనే విషయాన్ని పదిసార్లు ఆలోచించుకుని నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ అన్నారు. ఇచ్చిన తెలంగాణలో బాగుపడ్డది కేవలం కెసిఆర్ కుటుంబం మాత్రమేనని అన్నారు.

అవినీతిలో కూరుకుపోయిన ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో చాలా కష్టాలు ఉన్నా యని ఇక్కడున్న చిన్న దుకాణాలు, రైతులు, విద్యార్థులు, చిన్న చిన్న పనులు చేసుకునేవారు ఎంతో కష్టపడుతున్నారని ఈ విషయం తనకు తెలుసునని ఆమె అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆమె భువనగిరిలో రోడ్ షోలో మాట్లా డుతూ... మీ దైనందిన జీవితంలో ప్రతి రోజూ పడుతున్న కష్టాల్లో .. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారో అవి మీకు వస్తున్నాయా? అని అడిగారు. ఈ సర్కర్‌పై అటువంటి ఆశ ఉందా?.. ప్రజల సమస్యలపట్ల ప్రభుత్వానికి అవగాణ లేదని ఆమె విమర్శించారు. నోట్ల రద్దు సమయంలో ఏటీఎం, బ్యాంకుల నుంచి డబ్బులు తీసుకునే విషయంలో ప్రజలు చాలా కష్టపడ్డారని, తర్వాత కరోనా వచ్చి ఎన్నో ఇబ్బందులు వచ్చాయని ప్రియాంక గాంధీ అన్నారు. మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్
మంగళవారం, 28 నవంబర్, 2023

# అధికారం బీజేపీదే..

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆట ముగియనుంది. మొదటిసారి తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రాబోతోంది. తెలంగాణ బీజేపీ తొలి సీఎం బీసీయే అవుతారు. చరిత్రలో 16 మహాజ నప దాల్లో అస్మక జనపదం ఈ ప్రాంతం. హుజూ రాబాద్ ఉపఎన్నికతో కేసీఆర్‌కు ట్రైలర్ చూపిం చాం. ఈ ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రజలు పూర్తి సిని మా చూపిస్తారు' అని ప్రధాని మోదీ అన్నారు. పీవీ నరసింహారావుని కాంగ్రెస్ పార్టీ ప్రతి అడు గులో అవమానించిందని హస్తం పార్టీపై ఆయన విరుచుకుపడ్డారు. తెలంగాణకు బీఆర్ఎస్, కాం గ్రెస్ సర్కార్లు అవసరం లేదని మోదీ అన్నారు. గ్యారెంటీలను నెరవేర్చే మోదీ సర్కార్ తెలం గాణకు అవసరమని అన్నారు. మోదీ గ్యారెంటీ అంటే అందరికీ ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు. మోదీ గ్యారెంటీ అంటే అందరికీ ఆరోగ్యం, మోదీ గ్యారెంటీ అంటే రైతులకు చే యూత అని అన్నారు. ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రాధాన్యతని, ఓ వైపు కేసీఆర్ ఉన్నారు.. మరో వైపు మీ సేవకుడు మోదీ ఉన్నాడని ప్రధాని అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన బీజేపీ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనను ఎండగట్టారు. ప్రధాని మోదీ పదే పదే తెలుగులో మాట్లాడుతూ, తెలుగు పదా లు చెబుతూ బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపే ప్రయత్నం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నా కేసీఆర్ కుటుంబపాలనతో ఏ లక్ష్యాలు నెరవే రలేదని విమర్శించారు. నీళ్లు, నిధులు, నియా మకాలకు బదులుగా బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నీళు ,, మోసాలు, నిరుద్యోగాలతో అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ మీద పన్ను తగ్గించాం. కానీ తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో పెట్రోల్ మీద పన్ను తగ్గించలేదన్నారు. తద్వారా ప్రజల మీద భారం పడిందని, కేసీఆర్ పాలనకు ఇది నిదర్శనం అన్నారు. ఇప్పటికే పదేళ్లు గడిచిపో యాయని, వచ్చే ఐదేళ్లు తెలంగాణ ప్రజల భవిష్యత్ కు చాలా కీలకమన్నారు. పిల్లల భవి ష్యత్ కోసం తల్లిదండ్రులు తపన పడుతున్నారని, వారి కలలు సాకారం కావాలంటే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అభివృద్ధి కోరు కుంటే కమలం గుర్తుకు మీ ఓటు వేయాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబపార్టీలు అని, వారి వల్ల కేవలం ఒకట్రెండు కుటుంబాలు బాగు పడతాయని, రాష్ట్రంలోని అన్ని వర్గాలవారికి అన్యాయం జరుగుతోందని ప్రధాని మోదీ పేర్కొ న్నారు. కాంగ్రెస్ గెలిస్తే పీఎఫ్ఐ లాంటి ఉగ్రవాద సంస్థలకు ఊతం వస్తుందని, కనుక ప్రజలు ఆలోచించి ఓటు వేసి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని ప్రజలకు సూచించారు. తెలంగాణ సీఎం కేసీఆర్ కు మూఢ నమ్మకాలు ఎక్కువ అని, అందుకే సచివాలయం కూల్చేశారని ప్రధాని నరేంద్ర మోదీ మహబూబాబాద్ సభలో విమర్శించారు. అంధ విశ్వాసాలతో ప్రజాధనం వృథా చేసిన ఘనుడు కేసీఆర్ అన్నారు. తన నమ్మకాల కోసం ప్రజా ధనం వృథా చేసి సెక్రట ేరియట్ కూల్చివేసిన సీఎం కేసీఆర్ మనకు అవస రమా అని మోదీ ప్రశ్నించారు. మహబూ బాబాద్‌లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సభలో పాల్గొన్న మోదీ మాట్లాడతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంపై, సీఎం కేసీఆర్ పై విమర్శలు చేశారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ప్రజలు సీఎం కేసీఆర్ కు ట్రైలర్ చూపించారని, అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం సినిమా చూపిస్తారంటూ సెటైర్లు వేశారు. తెలంగాణలో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడబోతోందని, అవినీతిపరులను కచ్చితంగా జైలుకు పంపిస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణను నాశ నం చేశాయని, బీజేపీ అధికారంలోకి వస్తే అభి వృద్ధి సాధ్యమన్నారు. సీఎం కేసీఆర్ తమతో దోస్తీ కోసం ప్రయత్నించారని, అందులో భాగంగా గతంలో కేసీఆర్ దిల్లీకి వచ్చి బీజేపీతో కలిసి పనిచేస్తామని అడిగినట్లు మరోసారి ప్రధాని ప్రస్తా వించారు. అయితే తన కుమారుడు మంత్రి కేటీఆర్ ను తెలంగాణకు సీఎంగా చేయాలని కోరగా.. కేసీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించడంతో తమపై విమర్శలు మొదలుపెట్టారని పేర్కొన్నారు.

# ఆలోచించి ఓటేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పార్టీపై ముఖ్యమంత్రి కేసీఆర్ దుమ్మెత్తి పోశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే రైతుబంధును తీసుకుంటూ.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేయండని తిరుగుతున్న ఆ పార్టీ నేతలు, కార్యకర్తలకు సిగ్గుమానం ఏమైనా ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం షాద్‌నగర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు. 'కాంగ్రెసోళ్లు ఎన్ని కల్లో గెలుపు కోసం చెయ్యని లాలూచీ పనులు లేవు. ఎన్ని అడ్డమైన కుట్రలు చేయాల్నో అన్నీ చేస్తున్నరు. రైతుబంధు దుబారా అంటరు. కరెంటు వృథా అంటరు. ధరణిని తీసేస్తమంటరు. ఇసుంటి లంగ మాటలు చాలా మాట్లాడుతున్నరు. లంగ పనులు చాలా చేస్తున్నరు. ఈ యాసంగికి రైతుల ఖాతాల్లో పడాల్సిన రైతుబంధు ఎయ్యకుంట కాంగ్రెసోళ్లు ఆపిండ్రు. రైతుబంధు ఆపాల్నని ఎన్నికల కమిషన్‌కు దరఖాస్తు ఇచ్చి అడ్డంపడ్డరు. దాంతోటి నేను అడిగితే ఒకరోజులో రైతుబంధు ఎయ్యిండ్రని ఈసీ పర్మిషన్ ఇచ్చింది. పర్మిషన్ ఇ య్యంగనే వద్దువద్దని మళ్ల దరఖాస్తు ఇచ్చిండ్రు. దాంతోటి ఈసీ మళ్ల ఆపిందని సీఎం కెసిఆర్ చెప్పారు. 'కాంగ్రెస్ నేతలు, కార్య కర్తలల్ల కూడా రైతుబంధు తీసుకునేటోళ్లు చాలా మంది ఉన్నరు. వాళ్లకు ఏమన్న సిగ్గు, మానం ఉందా..? అని నేను అడుగుతున్న. మీ ఖాతాల్లో పడాల్సిన రైతుబంధును పడకుండా అడ్డుకున్న కాంగ్రెస్ మీరెట్ల మద్దతిస్తరంటున్నా. ఇసుంటి కాంగ్రెస్‌కు మద్ది తిస్తే మీ కొంప గూడా కొల్లారం కాదా..? మీకు రావాల్సిన రైతు బంధు ఆగిపోదా..? కాబట్టి ఇతర ప్రజలతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు గూడా ఈ విషయంపై బాగా ఆలోచించాలె. కాంగ్రెస్ కుట్రలను గుర్తెరిగి ఎన్నికల్లో ఓడగొట్టాలె. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం మళ్ల ఎనకబడుతది. మళ్ల ఎనకటి దరిద్రపు రోజులే వస్తయ్' అన్నారు. షాద్‌నగర్ వరకు మెట్రో తీసుకొచ్చే బాధ్యత నాది అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఇక్కడి వరకు మెట్రో వస్తే మీ భూముల ధరలు మూడింతలు పెరుగుతాయని కేసీఆర్ అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్ వజ్రం తునక లాంటి మనిషి. ఆయన చీమకు దోమకు కూడా అన్యాయం చేసే మనిషి కాదు. ఇలాంటి ఎమ్మెల్యే చాలా తక్కువ ఉంటరు రాష్ట్రం మొత్తంలో. మొదట్నుంచి నాతో పాటు నమ్మిన బంటుగా ఉన్నారు. ఇవాళ వరకు ఎలాంటి చెడ్డ పని చేయలేదు. నా నియోజకవర్గం నాకు కావాలని తండ్లాడుతాడు. అంజయ్య లాంటి ఎమ్మెల్యే ఉంటే షాద్‌నగర్‌కు ఏదంటే అది వస్తది. మీరు సిటీ పక్కకే ఉన్నారు. మేం మెట్రో రైలు గురించి ఆలోచన చేస్తున్నాం. షాద్‌నగర్ దాకా మెట్రో రావాలని అంజయ్య యాదవ్ పట్టుబట్టారు. ఆయన పట్టుబట్టి షాద్‌నగర్ వరకు మెట్రో పెట్టించారు. షాద్‌నగర్ వరకు మెట్రో తీసుకొచ్చే బాధ్యత నాది. మీరు అంజయ్య యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి. ఒక మెడికల్ కాలేజీ రావాలని కోరారు. నేను తప్పకుండా మెడికల్ కాలేజీ మంజూరు చేస్తాను. పీజీ కాలేజీలు కొన్ని అడిగారు. మీకు చాలా విద్యాసంస్థలు వస్తాయి హైదరాబాద్ పక్కకే ఉంటది కాబట్టి. ఒకసారి మెట్రో వస్తుందని తెలిస్తే మీ భూముల ధరలు మూడింతలు పెరుగుతాయి. అన్ని విద్యాసంస్థలు వస్తాయి. కాలుష్య రహిత పరిశ్రమలు కూడా తరలివస్తాయి. దండం పెట్టుకుంట వస్తాయి. షాద్‌నగర్‌కు మెట్రో వస్తుందని తెలిసిన తర్వాత దీనికి డిమాండ్ తారాజువ్వాలా లేచిపోయింది. హైదరాబాద్ సంకలో ఉన్నారు కాబట్టి.. అంజయ్య లాంటి ఎమ్మెల్యే ఉంటే ప్రజల కోసం పాటు పడే ఎమ్మెల్యే ఉంటే మీ కోరికలన్నీ నెరవేరుతాయి అని కేసీఆర్ తెలిపారు. క్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ గురించి ఆనాడు నన్ను ఎవరూ అడగలేదు. చెప్పలేదు. తెలంగాణ ఉద్యమంలో నేను కనిపెట్టిన పాయింట్. తెలంగాణలో హైయేస్ట్ పాయింట్ కొందుర్గు మండలంలోని మన లక్ష్మీదేవిపల్లి. అక్కడ రిజర్వాయర్ వస్తే నెత్తి మీద కుండలా ఉంటుంది. ఇదే కాంగ్రెస్ నాయకులు పాలమూరు ఎత్తిపోతలపై గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లి స్టేలు తీసుకొచ్చి, 196 కేసులు పెట్టారు. చాలా కాలం కొట్లాడిన తర్వాత కేసులు క్లియర్ అయ్యాయి. ఒక పంపు హౌస్ ప్రారంభించుకున్నాం. ఇక్కడ పెద్దవాగు మీద కట్టేది కాదు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్. అది రింగ్ బండ వేసుకుని కట్టుకుంటాం. అది నిమిషాల్లో అయిపోతది పెద్ద సమస్య కాదు. మీకు ఎక్కువ భూములు మునగకుండా, తక్కువ భూములు మునిగేలా ఆ రిజర్వాయర్ తెచ్చి ఇచ్చే బాధ్యత నాది. తెలంగాణ ఇరిగేషన్‌లో అది నా ప్లాన్. అది ఎన్నటికైనా రావాల్సిందే. ఒక పూట వెనుక ముందు. ఈసారి మనమే గెలుస్తున్నాం. ఈసారి తప్పకుండా ఆ పనులు స్టార్ట్ చేయిస్తానని మనవి చేస్తున్నా. ఉద్దండపూర్ నుంచి కూడా మీకు నీళ్లు వస్తాయి. సాగు నీళ్ల బాధ కూడా తప్పుతది అని కేసీఆర్ తెలిపారు. అనేక రకాలుగా షాద్‌నగర్ అభివృద్ధి కావడానికి అవకాశం ఉంది. అదే కాంగ్రెస్ చేతిలో పెడితే ఆగమై పోయే అవకాశం ఉంటుంది. అంజయ్య యాదవ్ అజాత శత్రువు. ఈగకు, దోమకు కూడా అన్యాయం చేసే మనిషి కాదు. ప్రజల కోసం పని చేస్తడు. ఇక్కడే ఉంటడు. ప్రజల మధ్యనే ఉంటడు. ఇటువంటి మంచి మనిషిని గ్యారెంటీగా కాపాడుకోవాలి. ఇక్కడ అభివృద్ధి బాధ్యత వందకు వంద శాతం నాది. నూటికి నూరు శాతం బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుంది. అందులో అనుమానం అవసరం లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ రైతు వ్యతరేక విధానం బట్టబయలు

(మొదటి పేజీ తరువాయి)

ఆపించిందన్నారు. కాంగ్రెస్‌కు అంత అభద్రత ఎందుకని ప్రశ్నించారు. రైతులు బీఆర్ఎస్ వైపు ఉన్నారనే భయంతోనే రైతు బంధుపై కాంగ్రెస్ ఫిర్యాదు చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఫిర్యాదు చేసి రైతు బంధును రైతు రుణమాఫీని ఆపిందన్నారు. రైతు వ్యతిరేకతను చాటుకుందన్నారు. నోటి కాడి బుక్కను లాక్కున్నారు కాబట్టి రైతులు ఆలోచించి ఓటు వేయాలని కవిత కోరారు. నిజామాబాద్‌లో పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. రైతుబంధు ఎన్నికల కోసం పెట్టిన పథకం కాదని చెప్పారు. ఇప్పటికే రూ.72 వేల కోట్లు రైతుబంధు రూపంలో రైతుల ఖాతాల్లో వేశామన్నారు. రైతులంతా బీఆర్ఎస్ వైపు ఉన్నారన్న అభద్రతలో కాంగ్రెస్ పార్టీ ఉన్నదని విమర్శించారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ మరోసారి రైతులను ఇబ్బంది పెట్టేలా ప్రవర్తించిందన్నారు. అన్నదాతలంతా ఓటు ద్వారా ఆ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. రైతుబంధు కావాలా.. రాబందులు కావాలా అని ప్రశ్నించారు. మతం పేరుతో ఒక పార్టీ, కులం పేరుతో మరోపార్టీ నడుస్తున్నదని విమర్శించారు. గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక ముసాయిదా తయారు చేస్తామన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో నిరుపేదలకు వరమని చెప్పారు. బీఆర్ఎస్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలన్నారు. విభజన హామీలపై కాంగ్రెస్ నాయకులు ఏనాడూ మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణపై కేంద్ర విషం చిమ్ముతున్నదని చెప్పారు. రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా కేంద్రం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. బీజేపీ వెయ్యి బుల్డోజర్లు పంపినా కారుతో సమాధానం చెబుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు తెలంగాణపై మిడతల దండులా తెలంగాణపై పడ్డారన్నారు. మది ఎంప్లాయీస్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించా మని చెప్పారు. ఉపాధి హామీ కూలీల ప్రయోజనాలపై కాంగ్రెస్ ఎందుకు పోరాడటం లేదని ప్రశ్నించారు. పేదలు, మధ్యతరగతి వర్గాలపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమలేదన్నారు. సింగరేణిని ప్రైవేటుకు అప్పగించిందే హస్తంపార్టీ అన్నారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను ప్రియాంకా గాంధీ చదువుతున్నారని ఎద్దేవాచేశారు. రాహుల్ గాంధీ జోడో యాత్రలో తెలంగాణ ప్రస్తావన లేదన్నారు. బీజేపీని కాంగ్రెస్ నేతలు ఎందుకు ప్రశ్నించరని నిలదీశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆ రెండు పార్టీల నేతలంతా ఎక్కడున్నారని నిలదీశారు. బీజేపీ హయాంలో బాగుపడ్డది కేవలం కార్పొరేట్లు మాత్రమేనని విమర్శించారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. తమ శతృత్వమంతా బీజేపీతోనేనని అన్నారు. కాంగ్రెస్ గుండాల ప్రభుత్వాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని కవిత విమర్శించారు. సింగరేణి ప్రైవేటీకరణ అని అంటున్న ప్రియాంక గాంధీ వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. సింగరేణిని ప్రైవేట్‌కు అప్పగించింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వంలో పెద్ద పెద్ద వాళ్ళే బాగుపడ్డారన్నారు. కేంద్రంలో ఖాళీగా



ఉన్న 10 లక్షల ఉద్యోగాల్లో ఇంతవరకూ కేంద్రం నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. యువత అడగాలన్నారు. మతం పేరుతో మంట పెట్టాలి అని ఒక పార్టీ చూస్తుంటే.. కులం పేరుతో చిచ్చు పెట్టాలని మరో పార్టీ చూస్తోందని కవిత విమర్శించారు. మంచోల్లు కావాలా ముంచే వాళ్లు కావాలా ఇరిగేషన్ కావాలా మైగ్రేషన్ కావాలా 24 గంటల కరెంటు కావాలా 3 గంటల కరెంట్ కావాలా? అని కవిత ప్రశ్నించారు.

# నగరంలో ప్రధాని మోడీ రోడ్ షో

◆ భారీగా తరలివచ్చిన ప్రజలు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్27):

నగరంలో ప్రధాని మోదీ రోడ్ షోకు భరా స్పందన వచ్చింది. దాదాపు రెండుమూడు గంటలు సాగిన షో ముగిసింది. సోమవారం సాయంత్రం ఆర్టీసీ క్రాస్ రోడ్డులో ప్రధాని రోడ్ షో మొదలైంది. నగరానికి వచ్చిన ప్రధానిని చూసేందుకు బీజేపీ శ్రేణులతో పాటు ప్రజలు భారీ సంఖ్యలో రోడ్ల మీదకు వచ్చారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డు నుంచి కాచిగూడ లోని వీర్ సావర్కర్ విగ్రహం వరకు దాదాపు 3 కిలోమీటర్ల మేర ప్రధాని రోడ్ షో కొనసాగింది. ప్రజలకు అభివాదం చేస్తూ మోదీ ముందుకు సాగారు. హైదరాబాద్ నగర మెట్రో రైలు ప్రయాణికులకు అధికారులకు కీలక సూచనలు చేశారు. నేటి (సోమవారం) సాయంత్రం రెండు గంటలపాటు చిక్కడపల్లి, నారాయణగూడ మెట్రో స్టేషన్లు మూసివేయనున్నారు. నగరంలో ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో (ఖఓ ఓనీటతి ఖీనీజీట ఙూరనీలి) కారణంగా సాయంత్రం 4:30 నుంచి 6:30 గంటల వరకు ఈ రెండు మెట్రో స్టేషన్లను మూసివేస్తున్నట్లు మెట్రో రైలు అధికారులు తెలిపారు. ప్రధాని రోడ్ షో కు భద్రతాపరమైన కారణాలతో అధికారులు మెట్రో స్టేషన్లను రెండు గంటలపాటు మూసివేయనున్నారు. ప్రయాణికులు ఇది గమనించాలని ఓ ప్రకటనలో కోరారు. కాగా, సోమవారం సాయంత్రం 4 గంటలకు ప్రధాని మోదీ రోడ్ షో ప్రారంభమై.. అక్కడినుంచి నారా యణగూడ, వైఎంసీఏల మీదుగా కాచిగూడ క్రాస్ రోడ్స్ వరకు కొనసాగనున్న రోడ్ షోలో ప్రధాని ప్రసంగించనున్నారు. తిరుమల పర్యటన ముగించుకున్న ప్రధాని మోదీ తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి వచ్చారు. కరీంనగర్ లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సభలో పాల్గొని ప్రసంగించారు. అభివృద్ధి కోరుకుంటే బీజేపీకి ఓటు వేయాలని, ఈసారి తమకు



ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను కోరారు. అనంతరం హైదరాబాద్ లో రోడ్ షోలో పాల్గొని ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. చిక్కడపల్లి, నారాయణగూడ మెట్రో స్టేషన్లలో సాయంత్రం 4:45 నుంచి 6:45 గంటల వరకు రైలు ఆగదని ప్రయాణికులకు సూచించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్ మెట్రో స్టేషన్లోనూ ఆంక్షలు విధించారు.

# బీజేపీ గెలవకుండా కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ కామారెడ్డి ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకున్నారని, ఇక్కడ బీజేపీ అభ్యర్థి వెంకట రమణారెడ్డి భారీ మెజారిటీతో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై గెలవబోతున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో బీజేపీకి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, యువత, పేదలు, బీసీలు, దళితులు, రైతులు బీజేపీవైపు వున్నారని చాలా స్పష్టమవుతోందన్నారు. ఈనెల 30న జరగనున్న పోలింగ్‌లో భారతీయ జనతాపార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని కిషన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. అవినీతి, కుటుంబ పార్టీలు తెరవెనుక పన్నుతున్న కుట్రలను తెలంగాణ ప్రజలు అర్థం చేసుకుంటున్నారని కిషన్ రెడ్డి అన్నారు. పదేళ్ళకు ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏం చేసిందో, అలాగే బీఆర్ఎస్ కూడా ఏంచేసిందో వాటిపై చర్చ జరపకుండా.. డబ్బులు, మద్యం పంచడం.. మజ్లిస్ పార్టీతో కలిసి బుజ్జగింపు రాజకీయలు చేస్తున్నారని ఆరోపించారు. సాధ్యంకాని హామీలు ఇవ్వడం లాంటి వాటిపై ఆ పార్టీలు నమ్మకం పెట్టుకున్నాయని విమర్శించారు. వాస్తవ విషయాలపై ఈ రెండు పార్టీలకు విశ్వాసం లేదని కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.




# రైతుబంధుకు ఎన్నికల కమిషన్ బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

దీంతో బీఆర్ఎస్‌కు ఊహించని షాక్ తగిలింది. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఏదో ప్రయోజనం ఆశించి చివరి వరకూ రైతుబంధును పంపిణీ చేయకుండా వేచిచూసింది. ఈలోగా ఈసీకి ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో రైతుబంధుకు ఇచ్చిన అనుమతిని ఈసీ వెనక్కి తీసుకుంది. ఈ నెల 24 నుంచి రైతుబంధు అనుమతికి ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇవ్వడం, విపక్షాలు మండిపడిన విషయాలు తెలిసిందే. ఎన్నికల షెడ్యూల్‌ను ఉల్లంఘించకుండా ఈ నెల 24 నుంచి రైతు బంధును పంపిణీ చేస్తామంటూ ఈ నెల 18న సీఈసీని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఇది ఇప్పటికే కొనసాగుతున్న పథకమని, కొత్తది కానందున అనుమతి ఇవ్వాలని విన్నవించింది. దీంతోపాటు రైతు రుణ మాఫీ, ఉద్యోగుల కరువు భత్యాల (డీఏ) అమలుకు అనుమతించాలని కోరింది. శుక్రవారం రైతు బంధు పంపిణీకి సీఈసీ ఓకే చెప్పింది. రుణ మాఫీ, ఉద్యోగుల డీఏలపై ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఏటా యాసంగి రైతుబంధును నవంబరు, డిసెంబరుల్లోనే పంపిణీ చేస్తున్నారు. ఈ సారి నవంబరు ముగుస్తున్నా, సీజన్ ముంచుకొస్తున్నా నగదు సాయంపై స్పష్టత లేకపోవడంతో పెట్టుబడికి ఇబ్బంది తలెత్తుతుందని రైతులు కలత చెందారు. ఈ నేపథ్యంలో సీఈసీ అనుమతించింది. అయితే కొన్ని నిబంధనలు పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగా ఈ నెల 24 నుంచి రైతుబంధు పంపిణీ చేయొచ్చంటూ అనుమతిచ్చింది. నగదు సాయానికి అనుమతి ఇస్తూనే సీఈసీ షరతులు విధించింది. ఎన్నికల ప్రచారం ముగిశాక పంపిణీ చేయొద్దని స్పష్టం చేసింది. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్‌కు 48 గంటల ముందు అంటే, ఈ నెల 28తో ప్రచార ఘట్టం ముగుస్తుంది. అంటే సోమవారం మాత్రమే రైతుబంధు పంపిణీకి ప్రభుత్వానికి అనుమతి ఉంది. ఈలోపే రైతుబంధు పంపిణీకి ఈసీ అనుమతి నిరాకరించింది. ఈ నెల 25, 26, 27 తేదీల్లో బ్యాంకులకు సెలవులు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 29, 30 తేదీల్లో పంపిణీకి అనుమతి లేదని వివరించింది. దీనికి తగినట్లు రైతుబంధును డీబీటీ పద్ధతిలో జమచేస్తామని తెలిపింది. ఎందుకోగానీ డీబీటీ పద్ధతిలో జమ చేస్తామన్న ప్రభుత్వం చేయకుండా తాత్సారం చేసింది. దీంతో ఫిర్యాదులు వెళ్లడం.. అనుమతి నిరాకరించడం చకచకా జరిగి పోయాయి.

## తొమ్మిదేళ్లలో దగాపడ్డ తెలంగాణ

. (మొదటి పేజీ తరువాయి)

కానీ ఈ ప్రభుత్వం ప్రజల కష్టాల్లో అండగా నిలబడలేదని ఆమె తీవ్ర స్థాయిలో విమర్శించారు. తెలంగాణలో యువతకు ఉద్యోగాలు కావాలనే ఆశ ఉందా? మీ కల నెరవేరాలంటే కాంగ్రెస్‌కు ఓట్లు గెలిపించాలని కోరారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం కళ్లు మూసుకుని నిద్రపోతోందని, వ్యవసాయం చేసుకునే రైతులకు లోన్లు రావని, రుణమాఫీ జరగదని, ప్రజల సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదని మండిపడ్డారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎంతో కష్టపడి చదివి, పరీక్షలు రాస్తే.. ఆ ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని ఆమె ఆరోపించారు. పై నుంచి కింద వరకు ఈ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అవినీతి మయమేనని, కళేశ్వరం ప్రాజెక్టులో ఎంత అవినీతి జరిగిందో అందరికీ తెలిసిన విషయమనని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అధికారం కోసం చూస్తాయని, ప్రజల కష్టాలను పట్టించుకోవని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తేవడం కోసం మీ హక్కును అమ్ముకోరనే విషయాన్ని ఈ ఎన్నికల ద్వారా తెలియజేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని ప్రియాంక గాంధీ అన్నారు.

# రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

. (మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస గెలిచిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు ఆరుగ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. సోమవారం నాడు కార్తీక పౌర్ణమి రోజున బోనకల్ మండలం, చొప్పకట్లపాలెం ఆంజనేయస్వామి దేవాలయంలో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చిన ఆఫిడవిట్ పైన సంతకం చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాను. నియోజకవర్గ అభివృద్ధి కోసమే పూర్తిగా అంకితం అవుతాను. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతానని చెప్పారు. నిజాయితీగా నా బాధ్యతలు నిర్వహిస్తానన్నారు. అవినీతికి ఏమాత్రం తావు లేకుండా పారదర్శకంగా పనిచేస్తూ తెలంగాణ ప్రగతి కోసం కృషి చేస్తానని అన్నారు. మధిర నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, పైన పేర్కొన్న విషయాలన్నింటికీ సదా కట్టుబడి ఉంటానని ఆఫిడవిట్‌తో దేవుడి సాక్షిగా భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.

## రాష్ట్రపతి మెడల్ అవార్డులకు ఆహ్వానం

(నేటి ఫోకస్ న్యూస్-న్యూఢిల్లీ, నవంబర్27):

రిపబ్లిక్ డే-2024 సందర్భంగా అందించే రాష్ట్రపతి మెడల్ అవార్డులకు త్వరితగతిన పేర్లు సిఫారసు చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను మరోసారి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కోరింది. ఈ మేరకు ఈనెల 24న రెండో లేఖ రాసింది. ఏటా ప్రెసిడెంట్ మెడల్ ఫర్ డిస్టింగ్విష్డ్ సర్వీస్ (ఖాఓ), మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ కింద రాష్ట్రపతి మెడల్స్‌ను రిపబ్లిక్ డే సందర్భంగా ప్రదానం చేస్తుంటారు. కాగా, నవంబర్ 30వ తేదీ వరకూ గడువు పొడిగించినందున పీఎస్ఎం, ఎంఎస్ఎం అవార్డులకు పేర్లు సిఫారసు చేయాలని తాజా లేఖలో హోం మంత్రిత్వ శాఖ కోరింది. వివిధ రాష్ట్రాలు, యూటీలు, సీఆర్‌పీఎఫ్, సీపీఓలు, సంస్థల నుంచి నామినేషన్లు ఇంతవరకూ తమకు చేరలేదని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు, డీజీపీలకు రాసిన లేఖలో ఎంహెచ్ఏ పేర్కొంది. ఇదే తరహా లేఖలను ఇంటెలిజెన్స్ బ్యూరో, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఇతర సెంట్రల్ ఏజెన్సీలు, శాఖల డైరెక్టర్లు, రాజ్యసభ, లోక్‌సభకు ఎంహెచ్ఏ పంపింది. ͺ÷ర్ సర్వీస్ అధిపతులు, సివిల్ డిఫెన్స్ డైరెక్టర్లు, ప్రిజన్ ఇన్‌చార్జిలు, రాష్ట్రాలు, యూటీల హోంగార్డ్ కమాండెంట్ జనరల్, ఎంహెచ్ఏలోని అన్ని డివిజన్లకు కూడా ఈ లేఖ పంపింది. ÷ఖనికి ముందు, నవంబర్ 17న ఎంహెచ్ఏ ఒక లేఖ రాసింది. పీఎస్ఎం, ఎంఎస్ఎస్ అవార్డులకు పేర్లు సిఫారసు తేదీని నవంబర్ 30 వరకూ పొడిగించినట్టు అందులో తెలిపింది. వివిధ కారణాల రీత్యా గడువును పొడిగించాలని రాష్ట్రాలు, యూటీలు, సీఏపీఎఫ్, సీపీఓలు, సంబంధింత సంస్థలు కేంద్రాన్ని కోరడంతో గడువును కేంద్ర హోం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ముందుగా అనుకున్న ప్రకారం పేర్ల సిఫారసు గడువు తేదీ నవంబర్ 17వ తేదీతో ముగియాల్సి ఉంది.

నేటి ఫోకస్ న్యూస్

మంగళవారం, 28 నవంబర్, 2023

# పోలీసులతో పటిష్ట బందోబస్తు

- మూడంచెల సెక్యూరిటీ, సీసీ కెమెరాలతో నిఘా
- కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా మానిటరింగ్
- నగరంలో ఎన్నికల నిర్వహణపై సీపీ సందీప్ శాండిల్య

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్27)



అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు మరో మూడు రోజులే ఉండటంతో పోలీసులు గ్రేటర్ హైదరాబాద్‌లోని సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. మూడు కమిషనరేట్ల పరిధిలో 1,800కు పైగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. పోలింగ్ రోజుకు 48 గంటల ముందు నుంచే తమ ఆధీనంలోకి తీసుకోనున్నారు. పోలింగ్ కేంద్రం లోపల, బయట సీసీ కెమెరాలను అమర్చుతారు. వీటిని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో లింక్ చేయనున్నారు. ఇందుకు సిటీ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య, రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్, సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. డీసీపీ నుంచి లోకల్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో మానిటరింగ్ చేస్తున్నారు. పోలింగ్ బందోబస్తుకు స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలతో కలిపి 40 వేలకు పైగా మందితో కొనసాగిస్తారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బందోబస్తుపై సిటీ సీపీ సందీప్ శాండిల్య సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్‌తో కలిసి ఆయన సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకునే విధంగా కార్యాచరణ రూపొందించారు. ఈవీఎంలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నారు. గత ఎన్నికల సమయంలో గొడవలు జరిగిన ప్రాంతాలను గుర్తించారు. ఓల్డ్ సిటీతో సహా అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. సమస్యాత్మక కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్స్,సెంట్రల్ ఆర్మ్ డ్ పోలీస్ ఫోర్స్‌ను మోహరిస్తారు. మూడంచెల భద్రతను ఏర్పాటు చేస్తారు. కేంద్రానికి100 మీటర్ల దూరంలో ఓటర్లను మినహా ఇతరులను అనుమతించరు. సిటీలో ఏడుగురు డీసీపీలు, 28 మంది ఏసీపీలు, 9 టాస్క్‌ఫోర్స్ టీమ్స్,9 స్పెషల్ ఫోర్సెస్,71 మంది ఇన్‌స్పెక్టర్లు,125 మంది ఎస్ఐలు పోలింగ్?బందోబస్తులో ఉంటారు. 391 రూట్ మొబైల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో ఒక్కో టీమ్‌లో కానిస్టేబుల్ సహా ఆయుధాలు కలిగిన మరో ముగ్గురు కానిస్టేబుల్స్ ఉంటారు. వీటితో పాటు 129 పెట్రోలింగ్ వెహికల్స్, 220 బ్లూ కోల్ట్స్,122 ఇతర వాహనాల్లో పోలీసులు తిరుగుతుంటారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశామని హైదరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్య తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహణపై ఇప్పటికే ఏరియా డీసీపీలకు దిశానిర్దేశం చేశామన్నారు.. ప్రతి పోలింగ్ సెంటర్‌లో మహిళా కానిస్టేబుల్‌ను తప్పనిసరిగా ఉంచుతున్నట్లు తెలిపారు. కమ్యూనికేషన్ కోసం అత్యాధునిక టెక్నాలజీని వాడుతున్నాం. గొడవలకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సిపి పిలుపునిచ్చారు.

# బోథ్‌లో ముక్కోణపు పోటీ

- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య రసవత్తర పోరు
- ఎమ్మెల్యేగా బరిలోకి దిగిన ఎంపీ సోయం బాపు
- లంబాడా ఓట్లు కీలకం కావడంతో అభ్యర్థుల ప్రచారం
- మరోమారు బీఆర్ఎస్ నుంచి అనిల్ జాదవ్

(నేటి ఫోకస్ న్యూస్-ఆదిలాబాద్, నవంబర్27):

ఎస్టీ రిజర్వుడుగా ఉన్న బోథ్ నియోజకవర్గం లోగట్టిపోటీ నెలకొంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్య ర్థుల మధ్య పోరు రసవత్తరంగా సాగుతోంది. ఈసారి సిట్టింగ్ ఎమ్మెల్యే పోటీలో లేకపోవడం గమనార్హం. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపు రావుకు టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన బీజేపీలోకి వెళ్లారు. ఆయన స్థానంలో నేరడిగొండ జడ్పీటీసీ అనిల్ జాదవ్ కు బీఆర్ఎస్ టికెట్ దక్కింది. బీజేపీ నుంచి ఎంపీగా ఉన్న సోయం బాపు రావు అనూహ్యంగా అసెంబ్లీ బరిలో నిలవడంతో పోరు రసవత్తరంగా మారింది. కాంగ్రెస్ నుంచి మొదట అశోక్ కు టికెట్ కేటాయించిన పార్టీ హైకమాండ్ తర్వాత అభ్యర్థిని మార్చి లంబాడ సామాజికవర్గానికి చెందిన ఆడె గజేందర్ కు టికెట్ ఇచ్చింది. దీంతో అటు పార్టీల పరంగా, ఇటు సామాజికవర్గాల పరంగా అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. బోథ్ నియోజకవర్గంలో ప్రతి ఎన్నికల్లో ఆదివాసీ ఓటర్లు కచ్చితంగా ప్రభావం చూపుతారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో ఆదివాసీ నేతలను ఎన్నుకునేందుకు తీర్మానాలు చేశారు. ఇక్కడ బీజేపీ నుంచి పోటీ చేస్తున్న ఎంపీ సోయం బాపు రావు.. తమ సామాజికవర్గం ఓట్లతో పాటు ఎమ్మెల్యే రాథోడ్ బాపు రావు వర్గం మద్దతు కూడా లభిస్తుందని ధీమాతో ఉన్నారు. ఇప్పటికే వీరిద్దరు కలిసి ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో క్యాడర్ అంతగా లేకపోయినా తన సామాజికవర్గం ఓట్లతో పాటు ప్రస్తుతం ఎంపీగా ఉండడం సోయంకు కలిసొచ్చే అంశం. ఇక్కడ ఆదివాసీ లీడర్లు తొడసం ధనలక్ష్మి, బీఎస్పీ నుంచి మేస్రం జంగు బాపు, ధర్మ సమాజ్ పార్టీ నుంచి ఉయిక ఉమేశ్ ఇండిపెండెంట్ గా పోటీలో చేస్తున్నారు. దీంతో ఆదివాసీల ఓట్లు కొంత మేరకు చీలే అవకాశం ఉంది. గిరిజనేతరులతో పాటు మైనారిటీ ఓటర్లు సైతం బీజేపీకి ప్రతికూలంగా మారనున్నారు. సోయం బాపురావు 2009 నుంచి ఇక్కడ ఓడిపోతూ వస్తున్నారు. 2004లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత వచ్చిన ఎన్నికల్లో ఆయన ఎప్పుడూ గెలవలేదు. 2018లోనూ కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత బీజేపీలోకి వెళ్లారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీచేసి గెలిచారు. లంబాడ సామాజికవర్గం ఓట్లు ఈసారి చీలే అవకాశం ఉంది. బీజేపీకి ఎమ్మెల్యే రాథోడ్ బాపు రావు మద్దతు ఉండడం, అటు కాంగ్రెస్ అభ్యర్థి ఆడే గజేందర్ సైతం అదే సామాజికవర్గం నుంచి రావడంతో ఈ వర్గం ఓట్లు మూడు పార్టీలు పంచుకునే అవకాశం ఉంది. నేరడిగొండ, బోథ్, గుడిహత్నూర్, ఇచ్చోడ మండలాల్లో అనిల్ కు క్యాడర్ ఉన్నప్పటికీ తలమడుగు, తాంసి, భీంపూర్ లో క్యాడర్ అంత బలంగా లేదు. ఇటీవల ఈ రెండు మండలాల్లో పట్టున్న సీనియర్ నేత, ఉద్యమకారుడు లోక భూమారెడ్డి రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మొదటిసారి ఆడే గజేందర్ బరిలో ఉన్నారు. 2018 ఎన్నికల్లో బీఎస్పీ నుంచి పోటీ చేసిన ఆయన.. 2019లో కాంగ్రెస్ లో చేరారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటు న్నారు. అన్ని మండలాల్లో పార్టీ క్యాడర్ బలంగానే కనిపిస్తోంది. బోథ్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి కాంగ్రెస్ వరుసగా గెలిచింది. ఆ తర్వాత 1999 వరకు టీడీపీ వరుసగా విజయాలు అందుకుంది. అయితే ఓడిన సమయాల్లో కూడా ప్రతిసారి కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. 2018 ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ కు 54 వేల ఓట్లు వచ్చాయి. ఇప్పుడు ఆడే గజేందర్ కాంగ్రెస్ ఓటు బ్యాంకుతో పాటు ఆ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలపై నమ్మకం పెట్టుకున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకుతో పాటు మైనారిటీ ఓట్లు గంపగుత్తగా కాంగ్రెస్ కు పడవచ్చని ఆ పార్టీ లీడర్లు ధీమాగా ఉన్నారు. అటు తమ సామాజికవర్గం లంబాడ ఓట్లు సైతం తనకు దక్కుతాయని గజేందర్ నమ్మకంగా ఉన్నారు. ఇక్కడ మొత్తం ఓటర్లలో అత్యధికంగా ఆదివాసీ ఓటర్లు దాదాపు 48 వేలకు పైగా ఉన్నారు. లంబాడ సామాజికవర్గం ఓట్లు 28 వేల వరకు ఉండవచ్చు. బోథ్ నియోజకవర్గం 1962లో ఏర్పడగా అత్యధికంగా టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు ఐదేసీ మార్లు గెలిచాయి. 2004, 2014, 2018 లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగోసారి కూడా అనిల్ జాదవ్ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 2009, 2014 లో కాంగ్రెస్ నుంచి పోటీచేసి ఓడిపోయిన అనిల్ జాదవ్.. 2018లో టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీచేసి మళ్లీ ఓటమి పాలయ్యారు. అనంతరం బీఆర్ఎస్ లో చేరి నేరడిగొండ జడ్పీటీసీగా గెలిచారు. ఈసారి ఏకంగా సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని కేటీఆర్ అండతో బీఆర్ఎస్ టికెట్ సంపాదించి బరిలో నిలిచారు. అధికార పార్టీ టికెట్ దక్కడంతో పాటు గతంలో కాంగ్రెస్ లో ఉండడం, సొంత వర్గం తనకు అనుకూలించే అంశం. లంబాడా సామాజికవర్గం ఓట్లు, ప్రభుత్వ పథకాల లబ్దిదారులు తన వైపే ఉన్నారని ఆయన ధీమాగా ఉన్నారు.

# అధికారంలోకి రాకముందే రైతునోట్లో మట్టి

- కాంగ్రెస్,బిజెపిల ఉమ్మడి కుట్రలు
- రైతుబంధు నిలిపివేతపై కెటిఆర్ మండిపాటు

(నేటి ఫోకస్ న్యూస్-పెద్దపల్లి, నవంబర్27)

అధికారంలోకి రాకముందే రైతుబంధును కాటగలిపి రైతుల నోట్లో మట్టిగొట్టారని మంత్రి కేటీఆర్ అన్నారు. పొరపాటున ఆ పార్టీలు అధికారంలో రైతుబంధును మొత్తానికే ఎత్తగొడతారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కొత్త కుట్రకు తెరలెపి రైతుబంధును ఆపేశాయని విమర్శించారు. రైతుబంధు ఇవ్వొద్దని కాగ్రెస్ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్‌లో మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో చాలామందికి మూడెకరాలలోపే భూమి ఉన్నదని, 3 గంటల కరెంటు సరిపోతుందని.. 24 గంటల కరెంట్ ఎందుకని రేవంత్ రెడ్డి అంటున్నాడన్నారు. రైతుబంధు రైతుకిస్తే కౌలుదారుకు ఇవ్వమని, కౌలుదారుకిస్తే రైతుకిచ్చేది లేదని పీసీసీ చీఫ్ ప్రకటించాడని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కొత్తదేమీ కాదని, చెత్తపార్టీ అన్ని విమర్శించారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ నాయకులు అడుగుతున్నారని, ఇప్పటివరకు 11 సార్లు అవకాశం ఇస్తే తాగు నీరు, సాగు నీరివ్వలేదు, కరెంటు, పెన్షన్లు ఇవ్వలే, సంక్షేమం సక్కగ చేయకుండా జీవితాలను ఆగంచేశారని విమర్శించారు. రైతులను ఆగం చేసిందని, మన బతుకులను నాశనం చేసిందని, తెలంగాణను బొందపెట్టే ప్రయత్నం చేసిన పార్టీ, 55 ఏండ్లు మన పిల్లలను సావగొట్టిన పార్టీ, తెలంగాణ ఇవ్వకుండా వందల మంది పిల్లల ప్రాణాలు తీసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. చావు నోట్లోపెట్టి కేసీఆర్ తెలంగాణను సాధించారని, ప్రజలంతా అవకాశం ఇస్తే ముఖ్యమంత్రిగా రెండు టర్ములు పనిచేశారని చెప్పారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఏం చేశారని మాట్లాడు తున్నారని.. రైతుబంధును ప్రవేశ పెట్టిందే కేసీఆర్ అని, రైతుబీమా, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రూ.2 వేల పెన్షన్, ఆడబిడ్డలకు కేసీఆర్ కిట్ ఇచ్చారని చెప్పారు. కరెంటు మంచిగ చేసిన కేసీఆర్.. బతుకులు బాగు చేసిన, రైతును రాజును చేసిన కేసీఆర్‌ను వద్దని.. 55 ఏండ్లు మనల్ని సావగొట్టిన కాంగ్రెసే ముద్దని కొందరు అంటున్నారని విమర్శించారు. 1956 లో ఒక్క తప్పు చేసి 58 ఏండ్లు మనల్ని వెంటాడిందని, మరోసారి అదే తప్పు చేయొద్దన్నారు. పట్వారీలు, దళారీలు మరోసారి కావాల్నా అని ప్రశ్నించారు. కరెంటు కావాలా.. కాంగ్రెస్ కావాలో ఆలోచించుకోవాలని సూచించారు. కరెంటు కావాలంటే కాంగ్రెస్ ఉండొద్దని, కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ



అధికారంలో ఉన్న కర్ణాటకలో కరెంటు లేదన్నారు. 24 గంటల కరెంటిచ్చే పార్టీ కావాలో.. మూడుగంటల కరెంటిచ్చే పార్టీ కావాలో ఆలోచించాలన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే ఆడపిల్లల కోసం నెలకు రూ.3 వేల ఇచ్చేలా సౌభాగ్యలక్ష్మి పథకం తీసుకొస్తున్నామని, ఆసరా పెన్షన్లను రూ.5 వేలకు పెంచుతామన్నారు. మోడీ పెంచిన సిలిండర్ ధరను తగ్గిస్తున్నామని రూ.400లకే అందిస్తామని చెప్పారు. అర్హులందరికి కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులను జనవరిలో ఇస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డులున్నవారికి సన్న బియ్యం ఇస్తామన్నారు. కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా అన్నారు. అసైండ్ భూములున్న ప్రతిఒక్కరికి పూర్తి యాజమాన్య హక్కు కల్పిస్తామని చెప్పారు. కేసీఆర్ బొండిగ పిసికేస్తే తెలంగాణ గురించే అడిగేవాళ్లు ఉండరనే ఉద్దేశంతో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన అగ్రనాయకులు రాష్ట్రంపై దండయాత్ర చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణను ఢిల్లీ చేతుల్లో పెట్టొద్దన్నారు.

# మద్యంతో పార్టీల ప్రలోభాలు

- ఆరునెలల ముందునుంచే మద్యం సేకరణ
- పోలింగ్‌కు రెండురోజుల ముందు నిషా

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్27):



అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గరపడుతున్న వేళ ప్రధాన పార్టీలన్నీ ఓటర్లకు మద్యం పంపిణీకి రంగం సిద్ధం చేశాయి. మరో రెండు రోజులే మిగలడంతో మ ద్యంలో ముంచెత్తేలా ప్రణాళికలు సిద్ధం చేశాయి. ఓట ర్లను మందు నిషాలో ముంచెత్తడానికి గ్రామాలకు మద్యం సీసాలు చేరుకుంటున్నాయి. సీసాలు ఎక్కడ నిల్వ ఉన్నాయనే లీకులు ప్రత్యర్థులకు తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలైన బీఆర్ఎస్ అభ్య ర్థులు అధిక శాతం స్థానిక సంస్థల ప్రతినిధుల వద్దకు లిక్కర్ సీసాలు చేర్చారని అంటున్నారు. కుల సంఘాల సభ్యులకు మద్యం చేరవేసి పంపిణీ చేస్తున్నారు. పోలిం గ్‌కు రెండు రోజుల ముందు మేక, గొర్రెపోతులు అం దించి ప్రతీ కుటుంబానికి మటన్ సరఫరా చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఓటర్లను ఖుషీ చేయడం తమకూ తప్ప దనే ఆలోచనతో మెజార్టీ కాంగ్రెస్ అభ్యర్థులూ మద్యం సరఫరను మొదలు పెట్టారు. ఎన్నికల్లో పోటీ చేస్తు న్నవారు లిక్కర్ కొనుగోళ్ల విషయంలో జాగ్రత్తగా వ్యవహరింస్తున్నారు. ఎలక్షన్ షెడ్యూల్ వచ్చాక మద్యం కొనుగోలు, తరలింపు, డంప్ చేయడం కష్టమవుతోందని ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆరు నెలల నుంచి ప్రతినెలా లిక్కర్ కొనుగోలు చేసి సీక్రెట్గా డంప్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో జిల్లాలో ఒక పార్టీ అభ్యర్థి రూ.18 కోట్ల మందు కొన్నట్లు తెలుస్తోంది. మిగతావారు రూ.10 కోట్ల విలువకు కాస్త అటుఇటుగా సేకరించి పెట్టుకున్నారు. ఏ ప్రాంత వైన్సులలో లిక్కర్ కొనుగోళ్లు ఎక్కువగా ఉన్నాయనే విషయాన్ని తెలుసుకునేందుకు రికార్డులు పరిశీలించారు. గడిచిన ఆరు నెలల సేల్స్ సమాచారాన్ని చూసి ఆశ్చర్య పోతున్నారు. ఆరు నెలల ముందు నుంచే మద్యం కొనుగోళ్లు చేసి సురక్షిత ప్రాంతాల్లో డంప్ చేశారని తెలుస్తోంది. ఎన్నికలకు ఒకటిరెండు రోజుల ముందుగా వీటిని పంపిణీ చేస్తారు.

# ఉసిరి ధరలకు రెక్కలు

- కొమ్మ, కాయల ధరలకు రెక్కలు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్27)

కార్తీక పౌర్ణమి కావడంతో దీపోత్సవాలకు ప్రధాన్యం పెరిగింది. అయితే ఉసిరి కాయలకు, ఉసిరి కొమ్మలకు డిమాండ్ పెరిగింది. ఒక్కో కొమ్మ కనీసం 50రూపాయలకు అమ్మారు. ఉసిరి కాయ కనీసం 5 నుంచి పది రూపాయాలకు అమ్మారు. మహిళలు ఉదయాన్నే ఆలయాలకు చేరుకని దీపాలు వెలిగించారు. ఇల్లు శుభ్రం చేయడం, చక్కగా ముగ్గులు పెట్టడం, తల స్నానం చేయడం, దేవుడికి దండం పెట్టుకుని దీపం వెలిగించడం.. ఇవన్నీ మనం ఆచరించే పద్ధతులే. కార్తీకమాసం సందర్భంగా తరచి చూస్తే వీటన్నిటిలో విశిష్టతలున్నాయి. అంతరార్థం గ్రహిస్తే సిరిసంపదలకూ, అనుబంధాలకూ బాటలు పరిచే అంశాలున్నాయి. కార్తాక పౌర్ణమిరోజు ఉసిరికాయతో తలంటి స్నానం చేయడం ఆనవాయితీ.ఉసిరి కొమ్మకు పూజలు చేయడం కూడా ఆచారం. దీంతో వీటి ధరలువిపరీతంగా పెరిగాయి. దీపాన్ని వెలిగించడానికి ఒత్తులు వెలగించి అరటి బోదెల్లో నదుల్లో వదిలారు. దీపారాధనలో ఉత్తమం నేతితో దీపం పెట్టడం కుదరనప్పుడు ఏ నూనె వాడినా ఓ నేతి చుక్క వేస్తే మంచిది.వేదాంత పరంగా అంతరంగంలోని చీకటి, అహం తొలగిపోతాయి. దీపాలను వెలిగించడమంటే యశస్సు, జ్ఞానం, సంపదలను ఆహ్వానించడమే. శ్రీసూక్తంలో 'జాతవేదో మమావహ' అనీ, యజుర్వేదంలో 'శ్రియమిచ్ఛేత్ హుతాసనాత్' సంపద కావాలంటే అగ్నిని పూజించాలనీ ఉంది. సకల శుభాలనూ అందిస్తుందనే నమ్మకంతోనే అగ్నిని పూజిస్తారు. వివిధ రకాల ప్రమిదల్లో దీపం వెలిగించవచ్చు. దీంతో ఉసిరి కాయలో కూడా నెయ్యి వేసి దీపాలు వెలిగించడం, వ్రతాలు ఆచరించడం పరిపాటిగా వస్తోంది. ఆలయాల్లో లక్షవత్తుల దీపారాధనల్లో మహిళలు పాల్గొన్నారు. హైదరాబాద్ శంకర్ మఠం, శ్రీకాళహస్తి, శ్రీశైలం తదితర ఆయలాల్లో ఒత్తుల వెలిగింపు పెద్ద ఎత్తున చేపడతారు.

# మద్యం అమ్మకాలపై నియంత్రణ

- నవంబర్30తో ముగియనున్న కాంట్రాక్ట్
- స్టాక్ పెట్టేందుకు షాపు యజమానుల విముఖత

(నేటి ఫోకస్ న్యూస్-నాగర్‌కర్నూల్,నవంబర్27)

ఎన్నికల సమయం కావడం..మద్యం అమ్మకాలపై నియంతరణ ఉండడంతో తగిన మోతాదులో ఇక్కడ మద్యం అందుబాటులో ఉండడం లేదు. అమ్మకాలపై స్లాబ్ పెట్టడంతో ప్రతి షాపుకు రోజుకు 100 కాటన్లకు మించి మందు ఇవ్వడం లేదు. మందు సరఫరా లేక పోవడంతో డిమాండ్ పెరిగింది. దీనికితోడు రాజకీయ పార్టీల నేతలు ముందే మద్యాన్ని దాచి పెట్టారన్న ప్రచారం కూడా ఉంది. మద్యం సరఫరాలేక కొన్నిచోట్ల షాపులు మూసేస్తున్నారు. ప్రధాన పార్టీల నేతలు డంప్ చేయిస్తూ ఇతర పార్టీలకు లిక్కర్ దొరకకుండా చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. తప్రతి ఏడాది 20శాతం సేల్స్ పెంచాలని అగ్రిమెంట్‌లో ఉంటుంది. దానికి అనుగుణంగా అమ్మకాలు పెంచేందుకు టార్గెట్స్ ఇస్తారు. అయితే ఎన్నికల కోడ్ నేపథ్యంలో బెల్ట్ షాపులు మూయించారు. పాత లైసెన్సుల గడువు ఈ నెల 30తో ముగుస్తుంది. డిసెంబర్ 1 నుంచి కొత్త లైసెన్స్ దారులు షాపులు తీసుకుంటారు. మద్యం లిఫ్ట్ చేసి అమ్ముడవకపోతే మిగిలిపోతుందనే ఉద్దేశంతో వైన్స్ షాప్స్ ఓనర్లు మద్యం లిఫ్ట్ చేసేందుకు ముందుకు రావడం లేదని ఎక్సైజ్ అధికారులు అంటున్నారు. అయితే తీసుకున్న స్టాక్‌లో ఎక్కువ మొత్తం ఎలక్షన్స్ కోసం తరలించారనే ప్రచారం జరుగుతోంది. నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట పట్టణాలతో పాటు తెల్కపల్లి, బిజినేపల్లి, వ్టటెం, వెల్దండ వంటి ప్రాంతాల్లో ఈ కోటా ఒక్క పూటకు కూడా చాలదు. గ్రామాల జనాభా, ఓటర్ల సంఖ్యను బట్టి గ్రామ స్థాయి నాయకులు తమకు ఇంత మందు ఇవ్వాలని ముందే టార్గెట్లు పెడుతున్నారు. ఇవ్వడానికి డబ్బులు, పోయడానికి మందు లేకపోతే ఇబ్బంది పడతామని దబాయిస్తున్నారు.



# ఎర్రబెల్లి అక్రమాలను అడ్డుకుందాం

- భారీ మెజార్టీతో గెలిపించాలి: యశస్విని రెడ్డి పిలుపు

(నేటి ఫోకస్ న్యూస్-జనగామ,నవంబర్27)

ఈ ఎన్నికల్లో యువతను ప్రోత్సహించాలని పాలకుర్తి నుంచి పోటీ చేస్తున్నా యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు. పాతుకు పోయి ప్రజలను పట్టించుకోని ఎర్రబెల్లిని వదిలించుకోవాలని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యశస్వినిరెడ్డి కోరారు. మంత్రి దయాకర్ రావు పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఆయనకు బై బై చెప్పే టైం ఆసన్నమైందన్నారు. తాను ఎన్నికల బరిలో నిలబడేందుకు ప్రయత్నించగా ఎర్రబెల్లి దయాకర్ రావు అడ్డుకున్నారని ఆరోపించారు. తాము సంపాద కోసం రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకే బరిలో నిలిచామని స్పష్టం చేశారు. అభివృద్ధి ముసుగులో రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు పేదల భూములను అక్రమిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరంలో లక్షల కోట్ల అవినీతి జరిగినా విచారణ సంస్థలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ లీడర్లపై సీబీఐ, ఈడీ ఆఫీసర్లను ఉసిగొల్పు తున్నారన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో లక్షల కోట్ల విలువైన వనరులను దోపిడీ చేస్తున్నారని ఆరో పించారు. ధరణిలోని లోపాలతో భూములను కబ్జా చేస్తున్నారన్నారు. ప్రజల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రమే భోగాలు అనుభవిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందువల్ల యువతగా ముందుకు వచ్చిన తనను గెలిపించాలంటూ కోరారు.

# రైతుబంధు నిధులు విడుదల చేయకుండా కుట్ర

- ప్రభుత్వ తీరుతోనే ఇసి నిర్ణయం
- నెపాన్ని కాంగ్రెస్‌పైకి నెట్టే కుట్ర
- రైతుబంధు నిలిపివేతపై రేవంత్ వ్యాఖ్య

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబరు 27)



రైతుబంధుతో ఓట్లు దండుకోవాలన్న దురాశ, ఆత్రుత, అహంకారం తప్ప నిజంగా రైతులకు మేలు జరగాలన్న ఉద్దేశ్యం మామా - అల్లుళ్లకు లేదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. హరీష్ రావు వ్యాఖ్యల కారణంగానే రైతుబంధుకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించు కుంటున్నట్టు ఈసీ ఆదేశాలు ఇవ్వడమే దీనికి నిదర్శనమన్నారు. ఈ ద్రోహులను ఇంటికి పంపితే తప్ప రైతులకు న్యాయం జరగదన్నారు. రాష్ట్రంలో రైతులు ఆందోళన చెందవద్దన్నారు. మంత్రి హరీశ్ రావు వల్లే రైతుబంధు ఆగిందని.. కాంగ్రెస్ వచ్చిన 15 రోజుల్లో పైసలిస్తమని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతుబంధు పంపిణీకి ఈసీ ఇచ్చిన అనుమతిని కేసీఆర్ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఏదో ప్రయోజనం కోరి చివరి వరకూ రైతుబంధును పంపిణీ చేయకుండా నిలిపివేస్తే.. ఈలోగా ఈసీకి ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో రైతుబంధుకు ఇచ్చిన అనుమతిని ఈసీ వెనక్కి తీసేసుకుంది. ఈ నెల 24 నుంచి రైతుబంధు అనుమతికి ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇచ్చింది. అయితే సీఈసీ నిబంధనలు ఉలంగించినందుకు అనుమతి రద్దు చేసింది. 'రైతుబంధు' నిధుల విడుదలకు ఈసీ అనుమతి వెనక్కు తీసుకున్న నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. ఈసీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ట్వీట్ చేశారు. 'రైతుబంధుతో ఓట్లు దండుకోవాలన్న దురాశ, ఆత్రుత, అహంకారం తప్ప నిజంగా రైతులకు మేలు చేయాలని ఉద్దేశం మామ, అల్లుళ్లకు లేదు. మంత్రి హరీష్ రావు వ్యాఖ్యల కారణంగానే రైతుబంధుకు ఇచ్చిన అనుమతి వెనక్కు తీసుకుంటున్నట్లు ఈసీ ఆదేశాలివ్వడం దీనికి నిదర్శనం. ఈ ద్రోహులను ఇంటికి పంపితే తప్ప తెలంగాణలో రైతులకు న్యాయం జరగదు. రైతులు ఆందోళన చెందొద్దు. 10 రోజుల్లో కాంగ్రెస్ రాగానే రూ.15 వేల రైతు భరోసా అన్నదాతల ఖాతాల్లో జమ చేస్తాం.' అని పేర్కొన్నారు.